ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తెనపల్లి: పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 464 మార్కులతో తవ్వా వెంకట సాయిశ్రీకౌషిక్, పఠాన్ జహీర్‌ఖాన్, 460 మార్కులతో కొలిశెట్టి జయసాయికృష్ణ, బైపీసీలో 433 మార్కులతో షేక్ జకియా సుల్తానా, సీఈసీలో 449 మార్కులతో కందకట్ల వెంకట లక్ష్మీ జాహ్నవి, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 985 మార్కులతో పశ్యావుల మాధవి, అంబటి బాలసుష్మ, 982 మార్కులతో ఆనెం కృప, బైపీసీలో 939 మార్కులతో శివరాత్రి మీనాక్షి, సీఈసీలో 916 మార్కులతో గాడిదపాటి స్వరూప ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

● వృంద జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ సీఈసీలో షేక్ అప్సర 458 మార్కులతో ప్రతిభ చూపినట్లు కళాశాల డైరెక్టర్ అనూష గంగారపు తెలిపారు.

● శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ బైపీసీలో 425 మార్కులతో యు.భానుశ్రీ, ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.కన్యాకుమారి తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు రమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

● కేజీబీవీలో జూనియర్ ఇంటర్‌లో 39 మందికి 34 మంది, సీనియర్ ఇంటర్‌లో 36 మందికి 32 మంది ఉత్తీర్ణులయ్యారు. పలువు విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ ఎం.ప్రసన్నరాణి తెలిపారు.

● సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 77 మందికి 62 మంది, సీనియర్ ఇంటర్‌లో 66 మందికి 62 మంది ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 453 మార్కులతో ఎ.మహిత, బైపీసీలో 428 మార్కులతో బి.ఎస్తేరురాణి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ గణపతిరాజు శైలజ తెలిపారు.

● శ్రీ బాబా గురుదేవ్ జూనియర్ కళాశాలలో జూనియర్ ఎంపీసీలో 461 మార్కులతో వినోదుల స్వాతి, 460 మార్కులతో వి.ప్రశాంతి, బైపీసీలో 430 మార్కులతో ఎ.సాయివర్షిత, 426 మార్కులతో పి.శివనాగలక్ష్మి, సీనియర్ బైపీసీలో 985 మార్కులతో షేక్ సుమియా, ఎంపీసీలో 984 మార్కులతో మొఘల్‌బేగం ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.శివారెడ్డి తెలిపారు. కళాశాల ఛైర్మన్ మట్టా సుబ్రహ్మణ్యేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.


తవ్వా వెంకట సాయిశ్రీకౌషిక్


పఠాన్ జహీర్‌ఖాన్


కొలిశెట్టి జయసాయికృష్ణ


షేక్ జకియా సుల్తానా


కందకట్ల వెంకట లక్ష్మీ జాహ్నవి


పశ్యావుల మాధవి


అంబటి బాలసుష్మ


ఆనెం కృప


శివరాత్రి మీనాక్షి


గాడిదపాటి స్వరూప


వినోదుల స్వాతి


వి.ప్రశాంతి


ఎ.సాయివర్షిత


షేక్ సుమియా


మొఘల్‌బేగం

● ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 81 మందికి 33 మంది, సీనియర్ ఇంటర్‌లో 71 మందికి 38 మంది ఉత్తీర్ణులయ్యారు.

● వేదా జూనియర్ కళాశాలలో ఒకేషనల్‌లో 485 మార్కులతో జొన్నలగడ్డ నాగవేణి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపినట్లు కళాశాల డైరెక్టర్ చింతాడ సూర్యప్రకాష్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

బెల్లంకొండ: బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 97 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది.

మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, మార్కులు తగ్గిన సబ్జెక్టులలో మళ్లీ పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బత్తుల ఉమాదేవి విద్యార్థులకు సూచించారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలు ముందంజ

అచ్చంపేట: ఇంటర్ ఫలితాల్లో స్థానిక కస్తూరిబా బాలికల రెసిడెన్షియల్ కళాశాల, ఏపీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కస్తూరిబా కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 33 మందికి 31 మంది, సీనియర్లలో 32 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించారు.

ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 63 మందికి 57 మంది, ద్వితీయ ఇంటర్‌లో 35 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించారు.

సీనియర్ ఫలితాల్లో వెనుకంజ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 68 మందికి 61 మంది, సీనియర్లలో 68 మందికి 16 మంది ఉత్తీర్ణత సాధించారు.

కేజీబీవీలో..

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో 93% ఉత్తీర్ణత నమోదైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే ఝాన్సీస్పృహలత శనివారం తెలిపారు. సీనియర్ బైపీసీలో 30 మందికి 28 మంది పాసయ్యారన్నారు. జూనియర్ బైపీసీలో 32 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

నకరికల్లు: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ లక్ష్మి శనివారం తెలిపారు. మొదటి సంవత్సరంలో 85, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో సీహెచ్ అంజలి 443, జె.సౌజన్య 442, టి.లావణ్య 442 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో బి.కమల 956, నాగలక్ష్మి 954, కీర్తి 946 మార్కులతో సత్తా చాటారని చెప్పారు.

ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

నకరికల్లు: మండలంలోని దేచవరంలోని ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.వేళాంగిణి మేరీ శనివారం తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 85.4 శాతం, సీనియర్ ఇంటర్‌లో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో కె.నన్నే సైదు 955, సీనియర్ బైపీసీలో ఎం.శ్రీలక్ష్మి నారాయణి 950, జూనియర్ ఎంపీసీలో షేక్ సమీరా జాస్మిన్ 442, జూనియర్ సీఈసీలో కె.దివ్యకీర్తన 461 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆర్‌వీవీఎన్ కళాశాలలో..

అమరావతి: ధరణికోట రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళాశాల ధాన్యకటక జేఈఈ, నీట్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ పోకల శివప్రసాద్ తెలిపారు. సీనియర్ ఎంపీసీలో ఎస్‌కే యాస్మిన్ 986, బైపీసీలో ఎస్‌కే సీమ 966 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బీహెచ్ బాలవర్ధిని, జి.నాగసింధులు 464 మార్కులు సాధించినట్లు చెప్పారు.

బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో....

స్థానిక బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ.. సీనియర్ ఇంటర్‌లో 96, జూనియర్ ఇంటర్‌లో 87 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఆర్‌వీవీఎన్ కళాశాల అధ్యాపకులు

కాకతీయ కళాశాలలో..

పెదకూరపాడు: స్థానిక శ్రీ కాకతీయ జూనియర్ కళాశాలలో వి. నందిని సీనియర్ ఎంపీసీలో 982, బైపీసీలో బి.నవ్య 973, జూనియర్ ఇంటర్‌లో ఎస్‌కే ఆయేషా బేగం 461, వై. హర్షవర్ధన్ 460, జూనియర్ సీఈసీలో షేక్ హనీఫ్ 472 మార్కులు సాధించారు. కళాశాల డైరెక్టర్ ఎస్. సాంబశివరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దీవి లలిత బాబు, ప్రిన్సిపల్ అశోక్ బాబు, అధ్యాపకులు అభినందించారు.


నందిని


ఆయుషా బేగం

కస్తూరిబా బాలికల విద్యాలయంలో..

క్రోసూరు: క్రోసూరులోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలకు చెందిన జూనియర్ ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ ఇందిరాప్రియదర్శిని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 97 శాతం, సీనియర్ ఇంటర్‌లో 93 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు చెప్పారు. ఎంపీసీలో కంటు సాయిలక్ష్మి, 450, పెనుమూడి ప్రసన్న 448 సాధించినట్లు తెలిపారు.


కంటు సాయిలక్ష్మి, పెనుమూడి ప్రసన్న

క్లుప్తంగా

మత్తు పదార్థాలు ప్రాణాంతకం

సత్తెనపల్లి: మత్తు పదార్థాలు, మద్యపానం ప్రాణాంతకమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సత్తెనపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.విజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై శనివారం అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఎస్ఐ కె.నాగలక్ష్మి, సిబ్బంది నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, కాజా, హనుమాన్, ఆనంద్ పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ



సత్తెనపల్లి: పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయ సమీపంలో నివసిస్తున్న బైసాని నాగమల్లేశ్వరరావు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాతల సహకారంతో రూ.8,500 నగదు, అన్నం విజయ్ అందించిన 25 కేజీల బియ్యం, కురివెళ రామమోహన్ రావు, శ్రీనివాస్ అందించిన నిత్యావసర సరకులను ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం నాగమల్లేశ్వరరావుకు అందించారు. సంఘ మాజీ అధ్యక్షుడు జమిలి రాధాకృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు అన్నం బాలసుబ్రహ్మణ్యం, ఆవోప పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, ఆడిటర్ కూరపాటి బసవయ్య, తదితరులు ఉన్నారు.

నాటుసారా సామగ్రి ధ్వంసం



అచ్చంపేట: మండలంలోని జడపల్లితండా సరిహద్దులోగల కృష్ణానది ఒడ్డున నాటుసారా తయారీ కేంద్రాలపై క్రోసూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, నరసరావుపేట ఈఎస్‌టీఎఫ్ సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. తయారీకి వినియోగించే 600లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. తయారీదారుడైన జడపల్లి మోటు తండాకు చెందిన మూడవత్ చిన్నకొండనాయక్ పారిపోయినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.తులసి చెప్పారు. బెల్లపు ఊటను ధ్వంసం చేసి డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ



పెరికపాడు(క్రోసూరు): మండలంలోని పెరికపాడు గ్రామంలోని ఎస్సీకాలనీలో జడ సుబ్బు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మరికిపూడి సుందరరావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె శ్రీలక్ష్మి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు.

వైభవంగా అచ్చమాంబ తిరునాళ్ల



సత్తెనపల్లి: మండల పరిధిలోని గుడిపూడి, నందిగామ గ్రామాల్లో అచ్చమాంబ, పుల్లయ్య స్వామి తిరునాళ్ల మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. రెండు గ్రామాల్లోని ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. తిరునాళ్లను పురస్కరించుకొని ప్రభలు కట్టారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెంలో ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆర్గనైజర్ కుంభా వెంకట్రావు శనివారం తెలిపారు. సెమీ ఫైనల్‌కి నాగవరం, గణపవరం, రెడ్డిగూడెం 1, 2 టీమ్‌లు వచ్చాయి. కమిటీ సభ్యులుగా ఎస్‌కె బాషా, ఫార్క్, మహేష్, రసూల్, సరాఉద్దీన్ అజయ్ తదితరులు వ్యవహరిస్తున్నారు.

• ప్రతిష్టా మహోత్సవం

మండల కేంద్రమైన ముప్పాళ్ళలోని శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 14న శ్రీనాగేంద్రస్వామి, జీవధ్వజం, అభయాంజనేయస్వామి వార్ల ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు శనివారం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

– ముప్పాళ్ళ


ప్రతిష్ఠించనున్న శ్రీనాగేంద్రస్వామి విగ్రహం

అంకితభావంతో పార్టీని బలోపేతం చేయాలి

రెంటచింతల: మండలంలోని నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ సీపీ బలోపేతానికి నూతన మండల కమిటీ అంకితభావంతో కృషి చేయాలని పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ మండల నూతన కమిటీ అధ్యక్షుడి ఎంపికైన గొట్టం చిన బ్రహ్మారెడ్డి, సభ్యులు శనివారం పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాలను అందజేశారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరిట పేద ప్రజలందరినీ మోసం చేసిన విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాల న్నారు. పీఆర్కేకు కృతజ్ఞతలు తెలిపి, పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎస్.భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు పి.సంపూర్ణమ్మ, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, చల్లా మట్టారెడ్డి, ఏరువ శౌర్రెడ్డి, శీలం అంజయ్య, కె.మర్రెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, మేకపోతుల శివారెడ్డి, మున్నా చంద్రం, పి.చంద్రారెడ్డి, ఎ.వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.


కేక్ కట్‌చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి

మాచర్ల రూరల్: రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలందరూ ఏకం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు కోరారు. శనివారం పట్టణంలోని సీపీఐ కామెర వీరస్వామి భవనంలో జరిగిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సీట్లు, ఓట్లు కోసం అలవికాని హామీలిచ్చి అమలు చేయడంలో చిత్తశుద్ధి లేని మోదీ మతతత్వ వాదాన్ని ప్రజల పై మోపుతున్నారన్నారు. మోడీ బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతూ మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్మికుల సంక్షేమానికి దేశవ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పాల్సిన ఆయన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అన్నారు. విభజన హామీలో భాగమైన ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఎందుకివ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు తొత్తులుగా మారాయని, సామాన్యులకు సంస్కరణల పేరుతో వారి నడ్డి విరుస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు చట్ట సవరణ తో మైనార్టీలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యదర్శులు మిద్దెపోగు బాబురావు, కేతావత్ రంగనాయకులు, కాలా శివయ్య, షేక్ సైదా, నర్రా రంగస్వామి, సిహెచ్ రామయోగి, ఎన్ లక్ష్మయ్య, అమరేశ్వరరావు, వేముల గరటయ్యల పాల్గొనగా అనంతరం వక్ఫ్ బోర్డు బిల్లుల పత్రాలను దహనం చేశారు.


వక్ఫ్ చట్టం సవరణ బిల్లును దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

దాచేపల్లి : అనుమానాస్పదంగా వ్యక్తి మృతిపై కేసు నమోదు చేసినట్లు దాచేపల్లి పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ షేక్ ఖాజావలి శనివారం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని నడికుడి ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము రవీంద్ర(40)కి భార్య విజయమ్మ, కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. ఇందిరానగర్ కాలనీలో నివాసం ఉంటున్న మరో వివాహిత మహిళతో రవీంద్రకి వివాహేతర సంబంధం ఉంది. శుక్రవారం రాత్రి ఇందిరానగర్ కాలనీలో ఉంటున్న సంబంధిత మహిళ వద్దకి రవీంద్ర వెళ్లారు. రాత్రి 11గంటల సమయంలో రవీంద్ర వెనుక గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా సదరు మహిళ గుర్తించి కేకలు వేసింది. చుట్టు పక్కల వారు వచ్చి హుటాహుటిన రవీంద్రని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య విజయమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉన్నత చదువులపై అవగాహన

రాజుపాలెం: పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు పై చదువులపై పద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ టి.యోహాన్‌రాజు శనివారం అవగాహన కల్పించారు. ట్రైనర్ ఎం దీన అంబేడ్కర్ మాట్లాడుతూ ఏ కోర్సులు చదివితే ఎలాంటి జాబ్‌లు వస్తాయో వివరించారు. కార్యక్రమంలో సమర్థన ట్రస్ట్ మొబిలైజర్ శ్రీనివాసరావు, సురేంద్ర, లాయర్ ఎస్ వీరయ్య పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పరిశుభ్రతకు ప్రాధాన్యం

సత్తెనపల్లి: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సిల్ట్ తొలగింపు కార్యక్రమం చేపట్టామని మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్ అన్నారు. సిల్ట్ తొలగింపు పనులను శనివారం ఆయన పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు.


సిల్ట్ తొలగింపును పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ సుమన్ కుమార్

మిరియాలలో ఘనంగా ఆవు దేవర తిరునాళ్ల

కారెంపూడి: మండలంలోని మిరియాల గ్రామంలో శనివారం ఆవు దేవర తిరునాళ్ల వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచి ఆవు దేవరకు గ్రామంలోని రైతులు తమ ఎడ్లతో కోడెలు, ఆవులతో తరలి వచ్చి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆవు దేవరకు మొక్కారు. తిరునాళ్లకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా హాజరై ఆవుదేవర గుడిలో ఆవు దేవరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి గ్రామస్తులు విద్యుత్తు ప్రభలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలకు అన్నదానం కార్యక్రమాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. అర్ధ రాత్రి వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఇదిలా ఉంటే తిరునాళ్లకు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

14న వీఆర్‌ఓల సంఘ సమావేశం

మాచర్ల రూరల్: గ్రామ రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరుముళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, అలాగే వారికి రావాల్సిన పదోన్నతులు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల విషయాలపై ఈ సమావేశంలో చర్చించనున్నామని చెప్పారు. ఈ సమావేశానికి వీఆర్‌ఓల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవింద్రరాజు, కార్యదర్శి అప్పలనాయుడు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి రఘునాథబాబు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

సత్తెనపల్లి: వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చిట్టా విజయభాస్కరరెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సూపర్ సిక్స్ అమలు ఊసే లేదన్నారు. 80 మంది అధికార కూటమి శాసనసభ్యుల పనితీరు బాగాలేదని ఓ సర్వే సంస్థ రిపోర్ట్‌ను సీఎం చంద్రబాబుకు ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి ప్రయత్నించాలని పేర్కొన్నారు.


చిట్టా విజయ్‌భాస్కరరెడ్డి

ఇరువర్గాల మధ్య ఘర్షణ

గురజాల రూరల్: ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిన ఇద్దరికి గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం పాతకక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కర్రలతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. దాడిలో ఇరువర్గాల్లో అటువైపు ఇరువురికి, ఇటువైపు ఇరువురికి గాయాలు అయ్యాయి. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

కేజీబీవీలో ప్రవేశానికి 21వరకు గడువు

నకరికల్లు: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మి శనివారం తెలిపారు. అనాథలు, బడి బయటి పిల్లలు, డ్రాపౌట్ విద్యార్థులు, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడతాయని అన్నారు. వివరాలకు 70751 59996, 70750 39990 ఫోను నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా

క్రోసూరు: క్రోసూరులోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ మేరీసూజన్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో 943, బైపీసీలో 936, ఎంఈసీలో 944, సీఈసీలో 925 అత్యధిక మార్కులు వచ్చాయన్నారు. జూనియర్ ఇంటర్‌లో 81 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో 459, బైపీసీలో 406, సీఈసీలో 460 అత్యధిక మార్కులు సాధించినట్లు చెప్పారు.

వాగులో మృతదేహం లభ్యం

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం, దూళ్ళిపాళ్ల గ్రామ సమీపంలోని వాగులోని గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. అతడిని సత్తెనపల్లి వాసిగా గుర్తించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో నివసిస్తున్న దాసరి సాంబశివరావుగా కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతుడికి భార్య, ఇరువురు పిల్లలు ఉన్నారు, దాసరి సాంబశివరావు తెనాలి కావడంతో ఇల్లరికంలో భాగంగా సత్తెనపల్లిలో నివసిస్తున్నాడు. శనివారం కుటుంబ సభ్యులు సత్తెనపల్లి రూరల్ పోలీసులను సంధర్శించి మృతుడి ఆనవాళ్లు తెలిపి దాసరి సాంబశివరావుగా తెలిపారు. కాగా సాంబశివరావు చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదశాత్తు పడి మృతి చెందాడా? లేక మరేదైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.